మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
22-12-2024 ఆదివారం పేజీలు 4 www.manabalagam.com

## మురుగునీటి శుద్ధి కర్మాగారం మంజూరు చేయండి



పరిపాలన అనుమతి ఇవ్వాలని కోరుతూ సీఎంకు విప్ లక్ష్మణ్ వినతి

..2 లో





# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

- క్షేత్ర స్థాయిలో అన్ని వివరాలు సేకరణ
- రాజన్న సిరిసిల్ల కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
- ముస్తాబాద్ మండలంలో ఆకస్మిక పరిశీలన
- విద్యాలయాల తనిఖీ
- సిరిసిల్ల బల్దియాలో పరిశీలన

*మనబలగం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:* ఇందిరమ్మ ఇండ్ల సర్వే పారదర్శకంగా కొనసాగుతున్నదని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. ముస్తాబాద్ మండల కేంద్రంతోపాటు మండలంలోని పోతుగల్ లో అధికారులు సర్వే చేస్తుండగా, శనివారం కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాల్లో దరఖాస్తుదారుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. ప్రజా పాలన కింద జిల్లాలోని ఆయా గ్రామాలు, మున్సిపల్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. అర్జీదారుల పూర్తి వివరాలు తెలుసుకునేందుకు అధికారులు సంబంధిత

మిగతా 2 లో

# ఆధునిక పద్ధతిలో సాంప్రదాయ సాగు చేయాలి

- నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్
- జాతీయ ఆహార భద్రత పథకం-2024 కార్యాచరణపై వ్యవసాయ శాఖ అధికారులతో సమావేశం

*నిర్మల్, డిసెంబర్ 21 (మన బలగం):* ఆధునిక పద్ధతులలో సంప్రదాయ పంటలు సాగు చేసేలా రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జాతీయ ఆహార భద్రత పథకం-2024, కింద జిల్లాలో వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న కార్యాచరణపై వ్యవసాయ శాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆధునిక పద్ధతుల ద్వారా సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ అధిక దిగుబడులు సాధించేలా రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలో వరి, జొన్న, నూనె గింజలు, పప్పు ధాన్యముల విస్తీర్ణం పెంచాలని, అలాగే అధిక దిగుబడులు సాధించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకుగాను కార్యాచరణ అమలుకు కోటి రూపాయల నివేదిక ఆమోదించామని తెలిపారు.

మిగతా 2 లో



## క్రమశిక్షణ, నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి

..2 లో

సిబ్బందితో సెట్ కాన్ఫరెన్స్ నిర్వహించిన ఎస్పీ



## ధ్యానం, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

..2 లో

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖ డైరెక్టర్

..2 లో

పైడిపల్లి వంశీ ప్రత్యేక పూజలు

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే

**మొదటి పేజీ తరువాయి**

గ్రామాలు, మున్సిపాలిటీ వార్డుల్లో మొబైల్ అప్లికేషన్ ద్వారా సర్వే చేస్తున్నారని వివరించారు. క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నారని తెలిపారు. సర్వే అధికారులకు దరఖాస్తుదారులు సహకరించాలని కోరారు.

**విద్యాలయాల తనిఖీ**

తంగళ్లపల్లి మండలం గండిలచ్చపేటలోని ఎంపీపీఎస్, అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల హాజరు, పాఠాలు బోధిస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఎంత మంది విద్యార్థులు వస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

**సిరిసిల్ల బల్దియాలో పరిశీలన**

సిరిసిల్ల మున్సిపల్ కార్యాలయాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఆయా విభాగాల్లో పరిశీలించి, మున్సిపల్ మేనేజర్ మీర్జా ఫసహత్ అలీ బేగ్‌ను అడిగి తెలుసుకున్నారు. హౌసింగ్ డీఈ భాస్కర్, డీఎల్ పీవో నరేశ్, ఎంపీఓ బీరయ్య ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ప్రముఖ డైరెక్టర్

మల్యాల, డిసెంబర్ 21 (మన బలగం): టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు పైడిపల్లి వంశీ తన టీమ్‌తో కలిసి శనివారం ప్రముఖ్య పుణ్యక్షేత్రమైన కొండగట్టును దర్శించుకున్నారు. అంజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధికారులు ఆయనకు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ మేనేని రాజ నర్సింగరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ముత్యం శంకర్, గోల్కొండ రాజు ఉన్నారు. కాగా మున్నా సినిమాతో డైరెక్టర్‌గా పరిచయమైన వంశీ 2010లో విడుదలైన బృందావనం, 2014లో విడుదలైన ఎవడు చిత్రాలకు దర్శకత్వం వహించారు. ఆయన దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీస్ సూపర్ హిట్ కాగా, ఆయనను స్టార్ డైరెక్టర్‌గా నిలబెట్టాయి.

## మురుగునీటి శుద్ధి కర్మాగారం మంజూరు చేయండి

ధర్మపురి, డిసెంబర్ 21 (మన బలగం): అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో శనివారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ధర్మపురి నియోజకవర్గంలోని గోదావరి నదిలో మురుగు నీరు కలవకుండా మురుగునీ టి శుద్ధి కర్మాగార నిర్మాణానికి పరిపాలన అనుమతి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. విప్ మాట్లాడు తూ ధర్మపురి పట్టణంలో మురుగు నీటి శుద్ధి కర్మాగారం అందుబాటులో లేకపోవడంతో సైడ్‌డ్రెయిన్‌ల నుంచి డ్రైనేజీ నీరు నేరుగా పవిత్ర గోదావరి నదిలోకి చేరి పుష్కరఘాట్‌ల వద్ద నీరు కలుషితమై దుర్వాసన వెదజల్లుతోందని తెలిపారు. దీని కారణంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయాన్ని సందర్శించే యాత్రికులకు చాలా అసౌకర్యం కలుగుతుందన్నారు. నిర్మాణానికి 17 కోట్ల రూపాయల మంజూరుకు పరిపాలన అనుమతులు ఇవ్వాలని కోరారు. వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కోటిలింగాల పుణ్య క్షేత్రాలను కలుపుతూ టూరిజం కారిడార్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి వినతులపై సానుకూలంగా స్పందించారని విప్ తెలిపారు.

## పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం



ధర్మపురి, డిసెంబర్ 21 (మన బలగం): ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా విద్యాధికారి కె.రాము శనివారం ప్రారంభించారు. పాఠశాల ఉపాధ్యాయులు గొల్లపల్లి గణేశ్ విజ్ఞప్తి మేరకు హైదరాబాద్‌కు చెందిన వసంత టూల్స్ అండ్ క్రాఫ్ట్స్ రేణుక దయానంద రెడ్డి రూ.30 వేల విలువ గల పుస్తకాలు, ఒక బీరువాను అందించారు. ఈ సందర్భంగా విద్యాధికారి దాతలను అభినందిస్తూ, విద్యార్థులు ఈ పుస్తకాల ద్వారా మంచి జ్ఞానాన్ని పొందాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్.సీతలక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల మహేందర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు కాసర్ల నరసింహ మూర్తి, గొల్లపెల్లి గణేశ్, జ్యోతి, వంశి, రమేశ్, శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక పద్ధతిలో సాంప్రదాయ సాగు చేయాలి

**మొదటి పేజీ తరువాయి**

కృత్రిమ ఎరువులు అధికంగా వాడటం వల్ల భూసారం దెబ్బ తినడంతో పాటు, వాటి ద్వారా పండిన పంటలు అనేక రకాల వ్యాధులకు కారణమవుతాయని తెలిపారు. ఇప్పటికే ప్రజలంతా సేంద్రీయ ఉత్పత్తుల వైపు మల్లుతున్నారని తెలిపారు. సహజ సిద్ధ ఎరువులతో పండించిన పంటలకు విపణిలో మంచి గిరాకీ ఉందన్నారు. రైతులందరికీ సేంద్రియ వ్యవసాయ ప్రాధాన్యంపై అధికారులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించి, సహజ సిద్ధ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని సూచించారు. వేప నూనెను పంటల ఎరువుగా విరివిగా ఉపయోగించడం వల్ల అధిక దిగుబడులు సాధించి, లాభాలు పొందవచ్చునన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళా స్వయం సంఘాల వారిచే ఈ వేప నూనె తయారీ ప్రారంభించి ఇరువర్గాలు లాభం పొందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇప్పటికే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను పాటిస్తున్న రైతులను గుర్తించి, సంఘాలను ఏర్పాటు చేసి లబ్ధి పొందే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంపై ఆసక్తి ఉన్న మరింత మంది రైతులను గుర్తించి, 'రైతుల ద్వారా రైతులకు అవగాహన' అనే విధానం ద్వారా సేంద్రియ పంటలను సాగుపై అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ వ్యవసాయ క్షేత్రాలకు ఆసక్తి ఉన్న రైతులను తీసుకెళ్లి మెలకువలను నేర్పాలని, సేంద్రియ పద్ధతుల్లో చిరుధాన్యాలు, నూనె గింజల సాగును ప్రోత్సహించాలాన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లలో సేంద్రియ ఉత్పత్తుల ఆహార పదార్థాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. అనంతరం కడెం వ్యవసాయ శాఖ విత్తన ఉత్పత్తి కేంద్రానికి మంజూరైనా పట్టా పాస్ బుక్ ను అధికారులకు జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, డి ఆర్ డి ఓ విజయలక్ష్మి, మార్క్ఫెడ్ డిఎం ప్రవీణ్, అధికారులు, సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం, యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

జగిత్యాల, డిసెంబర్ 21 (మన బలగం): సంపూర్ణమైన ఆరోగ్యం కోసం భారతదేశ ప్రాచీన వారసత్వంగా వచ్చిన ధ్యానం, యోగా అని, వీటితో మానసిక, శారీరక ఆరోగ్యంపై పట్టు సాధించవచ్చు అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శనివారం అంతర్జాతీయ మొదటి మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అంతర్జాతీయ మెడిటేషన్ (ధ్యానం) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా నిత్యం తీరికలేకుండా ఉండే అధికారులు, సిబ్బంది నిత్యం ధ్యానం, యోగా సాధనతో తమ ఆరోగ్యంపై సంపూర్ణ పట్టుసాధించవచ్చన్నారు. అధికారులు, సిబ్బంది నిత్యం విధినిర్వహణలో ఉండటం వలన తమ ఆరోగ్యంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తారని, ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతంగా సేవలు అదించగలమని అన్నారు. మిగతా ఎక్సర్సైజ్ లే కాకుండా, ఎక్కడైనా, ఎలాంటి వ్యాయామ పరికరాలు అవసరం లేకుండా ఆరోగ్యాన్ని మానసిక సమతుల్యత లభించే ఏకైక మార్గం ధ్యానం, యోగా అని అన్నారు. యోగా ద్వారా మెరుగైన జీవనం, అద్భుతమైన శారీరక, మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యం, ఉత్తమ ఆలోచనలు వస్తాయన్నారు. అధికారులు, సిబ్బంది యోగాను దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చుకొని ఆనందమయ జీవితాన్ని పొందాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతి రోజూ అరగంట పాటు యోగా సాధన చేస్తే అనారోగ్యం పాలుకాకుండా ఉండవచ్చని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా యోగా శిక్షకులతో కలిసి ఎస్పీ, అధికారులు, సిబ్బంది ధ్యానం, యోగా సాధన చేశారు. కార్యక్రమంలో డీఎస్పీలు రఘుచందర్, రాములు, సి.ఐ శ్రీనివాస్, రామ్ నర్సింహారెడ్డి, ఆరిఫ్ అలీ ఖాన్, వేణుగోపాల్, ఆర్.ఐ రామక్రిష్ణ, వేణు, ఎస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# క్రమశిక్షణ, నీతి నిజాయితీతో విధులు నిర్వర్తించాలి

నిర్మల్, డిసెంబర్ 21 (మన బలగం): సమయపాలన పాటిస్తూ క్రమశిక్షణ, నీతి, నిజాయితీతో పనిచేసిన ఉద్యోగులకు ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల అన్నారు. కొత్తగా పోలీస్ స్టేషన్‌కు పంపిన వారి డ్యూటీల గురించి రివ్యూ నిర్వహించారు. సమయపాలన పాటిస్తూ అధికారుల సలహాలు సూచనలు పాటిస్తూ తమకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కోరారు. ఫిర్యాదు దారులతో మర్యాదగా ప్రవర్తించాలి అనే అంశాలు వివరించారు. మెన్, ఉమెన్ అని తేడా లేకుండా విధులు నిర్వహించాలని, పోలీస్ శాఖలో ఉద్యోగం అంటేనే అనేక సవాళ్లతో కూడుకున్న ఉద్యోగమని, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలని సూచించారు. విధులు పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. నీతి, నిజాయితీతో పనిచేసే వారికి పోలీస్ శాఖలో ఎల్లప్పుడూ ప్రత్యేక గుర్తింపు ఉంటుందని అన్నారు. జాయినింగ్ అయినప్పటి నుంచి ఇప్పటివరకు నేర్చుకున్న విధుల గురించి వారితో మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, ఏఎస్పీ అవినాష్ కుమార్, ఇన్స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, ఐటీ, డీసీఆర్బీ, మరియు జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నిర్మల్, డిసెంబర్ 21 (మన బలగం): సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన 37 మంది లబ్దిదారులకు శనివారం జిల్లా కేంద్రంలోని డీసీసీ క్యాంప్ కార్యాలయంలో చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ.. పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన ప్రజా పాలన అందిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, కౌన్సిలర్లు శనిగారపు నరేష్, సోన్, దిలావర్పూర్, మామడ, నర్సాపూర్ మండలాల అధ్యక్షులు మధుకర్ రెడ్డి, సాగర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, లక్ష్మంచంద జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, నిమ్మ సాయన్న, అరుగుల రమణ, కటకం రాజారెడ్డి, కొట్టె శేఖర్, సబా కలీం, కొంతం గణేశ్, అంగూరు మహేందర్, ఈసవేని మనోజ్, చిన్నయ్య, గుల్లే రాజన్న, మేకల నరేష్ తదితరులు పాల్గొన్నారు.ల

MANA BALAGAM
మన బలగం
సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

## రైస్ మిల్లులు తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

మనబలగం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.ఖీమ్యా శనివారం పలు రైస్ మిల్లులు తనిఖీ చేశారు. యాసంగి (రబీ) 2022–23 సీజన్ కి చెందిన వేలం వేసిన ధాన్యాన్ని గంభీరావుపేట మండలంలోని శ్రీ వేంకటేశ్వర ఇండస్ట్రీస్ (లింగన్నపేట), లక్ష్మి నారాయణ ఇండస్ట్రీస్ (లింగన్నపేట), వాయుపుత్ర రైస్ మిల్ (కొత్తపల్లి) మిల్లులను తనిఖీ చేశారు. ఈ విషయంపై మిల్లర్లకు వారి వద్ద ఉన్న యాసంగి ధాన్యం గుత్తేదారులకు ఈ నెల 31వ తేదీలోగా అందజేయాలని, లేని పక్షంలో చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా పౌర సరఫరాల అధికారి పి. వసంత లక్ష్మి, డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లయ్) నవీన్ కుమార్, మండల తహసీల్దార్ భూపతి ఉన్నారు.

## డీఎంహెచ్ వో బాధ్యతల స్వీకరణ

మనబలగం, రాజన్న సిరిసిల్ల ప్రతినిధి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ రజిత నియామకం అయ్యారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఎఫ్.ఏ.సీ.గా ఉన్న డాక్టర్ వసంత రావు స్థానంలో డాక్టర్ రజిత శనివారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆమె జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝూను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## జాతీయ గణిత దినోత్సవం

ముధోల్ 21 డిసెంబర్ (మన బలగం): ముధోల్ మండల కేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఉన్నత పాఠశాలలో ముందస్తుగా జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రపంచ మేధావి శ్రీనివాస రామానుజన్ గురించి, వారి పరిశోధనల గురించి, వారు కనిపెట్టిన సూత్రాల గురించి వివరించారు. అనంతరం విద్యార్థులు గణిత కృత్యాలు ప్రదర్శించారు. విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల సమితి కార్యదర్శి ధర్మపురి సుదర్శన్, పాఠశాల కార్యదర్శి కంది మానాజీ, సహ కార్యదర్శి వేదపాఠక్ నిశికాంత్, కమిటీ సభ్యులు దర్బార్ నవీన్ ప్రధానాచార్యులు సారథి రాజు, అకాడమిక్ ఇన్చార్జి దేవేందర్ చారి, ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణితం బోధించే ఆచార్యులకు పాఠశాల ద్వారా సన్మానించారు.

## శానిటరీ సిబ్బంది తనిఖీలు

జగిత్యాల, డిసెంబర్ 21 (మన బలగం): జగిత్యాల పట్టణంలో కొంత కాలంగా ఆహార కల్తీ నిరోధక అధికారుల ఆకస్మిక దాడుల్లో అనేక విషయాలు వెలుగుచుస్తున్నాయి. అదే కోవలో జగిత్యాల మునిసిపల్ శానిటరీ విభాగం అధికారులు, సిబ్బంది తమ పరిధిలో చేపడుతున్న తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగుచుస్తున్నాయి. శనివారం పట్టణంలోని అన్నపూర్ణ చౌరస్తాలోని ఫాస్ట్ ఫుడ్, మిర్చి బండ్లు, ఇతర ఆహార విక్రయ బండ్లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పారిశుధ్య ప్రమాణాలను పాటించని పలువురిని హెచ్చరించారు. శానిటరీ ఇన్స్పెక్టర్ మహేశ్వర్ రెడ్డి, సిబ్బంది లక్ష్మణ్, లక్ష్మీనారాయణ పలువురు ఉన్నారు.

## ధ్యానం ద్వారా సంపుర్ణ ఆరోగ్యం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 (మన బలగం): ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, ప్రతి వ్యక్తి ప్రతి రోజూ ధ్యానం చేసి సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని న్యూవిజన్ స్కూల్ ప్రిన్సిపాల్ గుమ్మల తిరుపతి అన్నారు. శనివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో న్యూవిజన్ స్కూల్, లక్ష్మీనర్సింహ, పిరమిడ్లలో ధ్యాన దినోత్సవం జరిగింది. అనంతరం విద్యార్థులక మిఠాయిల పంపిణీ చేశారు. కోబ్బజి లక్ష్మీ నర్సయ్య, కుమ్మరి పెళ్ళి నర్సయ్య, కిషన్, బర్కం సత్యనారాయణ, కట్ట రాజాగౌడ్, నలిమెల రాజం, కట్కం నారాయణ, గాంధారి శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి ఆలయంలో సుజిత్ రావు పూజలు

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 (మన బలగం): జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ తండాలో అభయ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు సుజిత్ రావును శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు నల్లూరి సాగర్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, భూక్యా మహిపాల్ నాయక్, బిక్కు నాయక్, దేవేందర్ నాయక్, సంజీవ్ నాయక్, సురేష్ నాయక్, మాజీ ఉపసర్పంచ్ సల్ల సునీల్, టీపీసీసీ సోషల్ మీడియా కన్వీనర్ కట్ట మనోజ్, ముక్కెర శ్రీనివాస్, వెంకటగిరి, బైండ్ల శ్రీకాంత్, ఎండీ మహబూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ధూళిమిట్ట ఉన్నత పాఠశాలలో ఆహార దినోత్సవం







మనబలగం, సిద్దిపేట ప్రతినిధి: పాఠశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా దూళిమిట్ట మండల కేంద్ర ఉన్నత పాఠశాలలో ప్రతి నెలా నిర్వహిస్తున్న పేరెంట్ టీచర్స్ సమావేశంలో (పి.టి.ఎం)లో భాగంగా శనివారం తెలంగాణ ఆహార దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ ఆహారోత్సవం (ఫుడ్ ఫెస్టివల్) నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనుముల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఎదుగుతున్న దశలో పోషక విలువలతో కూడిన పౌష్టికాహారము అందించడం చాలా ముఖ్యమని, శరీరానికి పిండి పదార్థాలు, మాంసకృతులు, క్రొవ్వులు, ఖనిజ లవణాలు, విటమిన్స్ అవసరమని తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ఆయా తరగతుల విద్యార్థినీ, విద్యార్థుల తల్లులు స్వయంగా తయారుచేసిన నవ్వుల కాజు లడ్డూ, పల్లిపట్టి, మిక్సడ్ వెజిటేబుల్ రైస్, సర్వపిండి తదితర పౌష్టిక ఆహార పదార్థాలను ప్రదర్శించిన అనంతరం సంబంధించిన పోషక విలువల గురించి వివరించారు. కార్యక్రమంలో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు చిలుక వెంకటయ్య, కక్కెర్ల నాగరాజు, మానుక శ్రీనివాస్, వంగ శ్రీనివాస్ రెడ్డి, ఇర్రి రాజిరెడ్డి, గొట్టిపర్తి భాస్కర్, నాగులపల్లి రాములు, నిమ్మ సురేందర్ రెడ్డి, పిడిశెట్టి నరేష్, వెగ్గలం సతీశ్ కుమార్, సుద్దాల రంజిత్ కుమార్, యామ రాజు, ఉపాధ్యాయినులు కాంపెల్లి సమత, సందిటి సులోచన, రికార్డ్ అసిస్టెంట్ మల్లం సత్యనారాయణ, ఆఫీసు సబార్డినెట్ సిరబోయిన రమేష్, ఆయా లక్ష్మీ, పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

### పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్


ధర్మపురి, డిసెంబర్ 21 (మన బలగం): తెలంగాణ ఆహారోత్సవంలో భాగంగా ధర్మపురిలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ను జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారి రాము శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన తల్లిదండ్రుల సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాము మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు దగ్గర పడుతున్న నేపథ్యంలో విద్యార్థులను చదువుకునే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. వారికోసం ప్రత్యేకంగా సమయాన్ని కేటాయించాలని తెలిపారు. విద్యార్థులు చక్కగా చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని, వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులు స్వయంగా వండి తీసుకొచ్చిన ఆహార పదార్థాలను రుచి చూసారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు సమతుల ఆహారాన్ని అందించాలని, అప్పుడే విద్యార్థులు అన్ని రంగాల్లో ముందు ఉంటారని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిచాల శ్రీనివాస్, మండల విద్యాధికారి సీతా లక్ష్మి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ లో ఆహారోత్సవ సమావేశం

ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 21 (మన బలగం): ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో డిసెంబర్ మూడో శనివారాన్ని ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే పేరెంట్, టీచర్ సమావేశాన్ని నిర్వహించారు. ఇందులో 100 మంది పేరెంట్స్ పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వం నిర్ణయించిన విధంగా పోషకులకు, విద్యార్థులకు పోషక విలువలను గురించి బలవర్ధక ఆహారం గురించి సైన్స్ ఉపాధ్యాయులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్, ఉపాధ్యాయులు మహేష్, నరేష్, ఆకు రాజేందర్, శివ, రాము, రాకేష్, అనిల్, గంగాధర్, స్వర్ణలత, సరిత, ప్రణవి పాల్గొన్నారు.

## దేవరకోట ఆలయంలో డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు పూజలు

నిర్మల్, డిసెంబర్ 21 (మన బలగం): ధనుర్మాస ఉత్సవాలను పురస్కరించుకొని నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో డీసీసీ అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు శనివారం పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఆలయ పండితులు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ధనుర్మాస ఉత్సవాలను వైభవంగా నిర్వహించాలని అన్నారు. ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ కొండ



శ్రీనివాస్, ధర్మకర్తలు నిర్మల్ మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ హాది, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, కౌన్సిలర్లు శనిగారపు నరేష్, సోన్, దిలావర్పూర్, మామడ నర్సాపూర్ మండల అధ్యక్షులు మధుకర్ రెడ్డి, సాగర్ రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, ఇంద్రకరణ్ రెడ్డి, నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, లక్ష్మంచంద జెడ్ పి టి సి ఓస రాజేశ్వర్, నిమ్మ సాయన్న, అరుగుల రమణ, కటకం రాజారెడ్డి, కొట్టె శేఖర్, సబా కలీం, కొంతం గణేష్, అంగూరు మహేందర్ ఈసవేని మనోజ్, చిన్నయ్య, గుల్లే రాజన్న మేకల నరేష్ పాల్గొన్నారు.

## ముగిసిన సీఎం కప్ వాలీబాల్ పోటీలు



మనబలగం, కరీంనగర్ బ్యూరో: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి సీఎం కప్ 2024 వాలీబాల్ పోటీలు శనివారం ముగిసాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం మినీ స్టేడియంలో నిర్వహించిన వాలీబాల్ పోటీల్లో కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా తరపున సిరిసిల్ల మినీ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. వాలీబాల్ పోటీల్లో ఉమెన్ విభాగంలో కరీంనగర్ జిల్లా ప్రథమ స్థానంలో, రాజన్న సిరిసిల్ల ద్వితీయ స్థానంలో నిలిచాయి. అలాగే మెన్ విభాగంలో రాజన్న సిరిసిల్ల ప్రథమ, జగిత్యాల జిల్లా ద్వితీయ స్థానాలు పొందాయి. ప్రథమ బహుమతిగా, గోల్డ్ మెడల్ ద్వితీయ బహుమతిగా సిల్వర్ మెడల్ ను బహూకరించారు. కరీంనగర్ వాలీబాల్ అసోసియేషన్ సెక్రెటరీ గిన్ని లక్ష్మణ్ చేతుల మీదుగా బహుమతి ప్రదానం జరిగింది. సిరిసిల్ల వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కుమార్ రావు, జగిత్యాల జిల్లా వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ సుధీర్ రావు, వాలీబాల్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎం.కృష్ణారెడ్డి, చీఫ్ అడ్వైజర్ సిరిసిల్ల గుడ్ల రవి, మరియు వాలీబాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్యాం కుమార్ పాల్గొన్నారు. ఎస్జీఎఫ్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్, డివైఎస్ఓ. రాందాస్ ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీలు నిర్వహించారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం

ధర్మపురి, డిసెంబర్ 21 (మన బలగం): పెద్దపెల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలో అలయన్స్ క్లబ్ ఆఫ్ ధర్మారం అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం నిర్వహించారు. ధర్మారంలోని మొదటి పిరమిడ్ వ్యవస్థాపకులు గుంత భాస్కర్ సాయి కిరాణం పిరమిడ్ కేంద్రంలో ధ్యానం చేసారు. కార్యక్రమంలో క్లబ్ ఇంటర్నేషనల్ జాయింట్ ట్రెజరర్, బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ సిరిపురం సత్యనారాయణ, పిరమిడ్ స్పిరుచ్యువల్ సొసైటీ మూవ్మెంట్ మాస్టర్ మెతుకు రమేశ్ బాబు, పతంజలి యోగా సమితి జంగిలి సుధాకర్ గురూజీ దంపతులు, శ్రీకృష్ణ అష్టంగా



యోగా సమితి శిక్షకుడు ఇప్పలపల్లి సురేందర్ కార్యక్రమంలో మాట్లాడారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు మామిడి శెట్టి శ్రీనివాస్, ట్రెజరర్ తోడేటి మురళి గౌడ్, రీజనల్ చైర్మన్ తాళ్ల పల్లి సురేందర్ గౌడ్, జోన్ చైర్మన్ ఎలగందుల అశోక్, ముఖ్య అతిథులు మెతుకు రమేష్ బాబు మాస్టర్, పతంజలి యోగ సమితి జంగిలి సుధాకర్ గురూజీ దంపతులు, శ్రీ కృష్ణ అష్టాంగ యోగా శిక్షకుడు ఇప్పలపల్లి సురేందర్, పిరమిడ్ స్థాపకులు గుంత భాస్కర్, సీనియర్ ధ్యానులు బంగారు మాధవ్, ప్రభాకర్, అమరపల్లి మల్లేశం, భాస్కర్ టీచర్, యోగా సభ్యులు నాడెం శ్రీనివాస్, ఈగం ప్రసాద్, గౌడ శేఖర్, మల్యాల సత్యనారాయణ, మల్యాల శంకరయ్య, శ్రీనివాస్ టీచర్, గంగన్న, కమ్మరి రాజు, మల్లయ్య, శ్రీదర్, చెన్నబోయిన ప్రసాద్, కాంపల్లి మల్లేశం దంపతులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.